## కామెడీ కథ

**విమానంలోంచి దిగిన రాంపండుకు ఏదో తమకం. తెలీని ఆనందం. 'పుణ్యభూమి నా దేశం నమో నమామి' అనుకుని పాడుకున్నాడు. మిగతా ప్రయాణీకులు అతడిని విచిత్రంగా చూసారు. అయినా తను పాడటం ఆపకుండా హాయిగా పాడుకుంటు గబగబా ఎయిర్‌పోర్టులోంచి బైటకొచ్చాడు.**

తనకోసం అక్క, బావ, ఇంకా మేనల్లుళ్ళు బైట పూలదండలతో సిద్ధంగా వుంటారని తలుచుకుంటున్న కొద్దీ మరోపాట 'భలే మంచిరోజు... పసందైన రోజు' వచ్చేసింది. ఆ పాట రెండు చరణాలు పూర్తయ్యేసరికల్లా గేటుదాటి బైటకొచ్చేసాడు. సూటేసుకుని టై కట్టుకున్న ఒక వ్యక్తి విష్ చేసి ''సార్ వుయ్ ఆర్ ఫ్రమ్ ఎల్లోపార్క్... మీ

# 'మేడ్ ఇన్ ఇండియా'

హోటల్‌లో దిగితే మీకు స్టీమ్‌బాత్ ఫ్రీ..'' అన్నాడు విజిటింగ్ కార్డు అందిస్తూ. అతడి ప్రక్కగా నించుని వున్న ఒక పంజాబీ డ్రెస్ అమ్మాయి బొకే అందిస్తూ ''సార్ వుయ్ ఆర్ ఫ్రమ్ హోటల్ డైసూన్.. మా హోటల్‌లో చేరితే మీకు మడ్‌బాత్ ఫ్రీ'' అంది ఆశగా చూస్తూ.

రాంపండుకు మతిపోయింది. ''బాబూ... నాకు వైజాగులో బంధువులున్నారు. వసతి గృహాల జోలి నాకేల'' అనుకుంటు వారిని దాటుకుని ముందుకు వెళ్ళాడు. ఎక్కడా తన బంధువర్గం వున్న జాడలేమీ కనబడలేదు.

ఎయిర్‌పోర్టుకు రిసీవ్ చేసుకోవడానికి వచ్చిన వాళ్ళు పలచగానే వున్నారు. ఒకటికి రెండుసార్లు అంతా గాలించాడు. ఇక లాభం లేదని టాక్సీ స్టాండుకేసి నడిచాడు.

''బాబూ డాబా తోటకు వెళ్ళాలి ఎంత ఇవ్వమంటావ్'' అన్నాడు.

''డాబా తోటా!'' అన్నాడు టాక్సీవాలా ఆశ్చర్యంగా.

''అదేనయ్యా డాబా గార్డెన్స్... అమెరికాలో ఇంగ్లీషు మాట్లాడి మాట్లాడి విసుగొచ్చింది. చక్కటి తెలుగు మాటలు ప్రయోగించుదామనే నా తాపత్రయం'' అన్నాడు.

''ఐదొందలు'' అవుతుంది అన్నాడు టాక్సీవాలా స్థిరంగా.

''ఇదేమిటీ..ఇంత రేటా...'' అన్నాడు రాంపండు ఆశ్చర్యంగా.

''అంతే సార్..అందుకు తగ్గదు'' అన్నాడు టాక్సీవాలా స్థిరంగా.

''ఏమిటీ మరీ ఎక్కువ చెపుతున్నావ్..నేను ఇంకా అమెరికాలో వున్నానా అనే సందేహం'' అన్నాడు రాంపండు..ఇంకా ఆశ్చర్యపడుతూనే.

''ఔను సార్..ఈ టైములో మేం చాలా త్యాగం చేసి వచ్చాం. ఆ త్యాగం ఖరీదయినా మీరివ్వకపోతే ఎలా?'' అన్నాడు టాక్సీవాలా.

రాంపండుకు ప్రశ్నార్థకంగా వుంది.

టాక్సీవాలా చెప్పడం ప్రారంభించాడు. ''టాక్సీ రేట్లు పెరగడానికి కారణం మిమ్మల్ని ఎవరూ రిసీవ్ చేసుకోవడానికి రాకపోవడం. మిమ్మల్నే కాదు, అసలు ఎయిర్‌పోర్టులో ఒక పిట్టలేదు చూసారా'' అన్నాడు టాక్సీవాలా తాపీగా.

''అంటే నగరంలో 144 సెక్షనుగానీ, కర్ఫ్యూగానీ వుందా'' అన్నాడు రాంపండు భయంగా.

''మీకు తెలీనట్లు మాట్లాడతారేమిటి సార్... వన్‌డే క్రికెట్ మేచ్ జరుగుతోంది. ఈ టైములో ఇంట్లోంచి ఎవరొస్తారు, టీవీ వదిలి, మేం కూడా ఆ మాత్రం త్యాగం చేసి వచ్చాం. దానికోసం రేటు పెంచాం. మా త్యాగానికి వెల కడతారా!'' అన్నాడు.

ఇక లాభంలేదని టాక్సీ ఎక్కేసాడు రాంపండు.

టాక్సీ ముందుకెళుతోంది. టాక్సీవాలా రాంపండు వంక చూసాడు.

''సార్... మీరు అమెరికాలో ఏం ఉద్యోగం చేస్తున్నారు'' అన్నాడు.

''హోటల్‌లో..!'' అని మౌనంగా ఊరుకున్నాడు రాంబాబు.

''ఏం చదివారు?'' అన్నాడు టాక్సీవాలా.

''సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్..'' చెప్పాడు రాంపండు.

టాక్సీవాలా, ఆశ్చర్యంగా రాంపండు వంక చూస్తూ..

''నేనే నయం సార్.. ఆటోమొబైల్ ఇంజనీరింగ్ చదివి టాక్సీ డ్రైవ్ చేస్తున్నాను. మీరు చదివిన చదువుకు ఇప్పుడు చేస్తున్న ఉద్యోగానికి సంబంధం లేదు కదా'' అన్నాడు.

రాంపండు తిరిగి మాట్లాడలేదు. గతంలోకి జారుకున్నాడు. 'తను ఎన్నో ఆశలతో కంప్యూటర్ డిగ్రీ చేతపట్టుకుని అమెరికా వచ్చాడు. రెండేళ్ళు బాగానే గడిచింది. ఈలోగా తను పనిచేసే కంపెనీవారు... 'బాబూ మన పేకేజి మారింది మీ లగేజి సర్దుకోండి' అంటూ బైటకు పంపేసారు. ఈలోగా ఏదో హోటల్‌వారు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తూ ఒక ఐటమ్‌తో అరు రకాల వంటలు తయారుచేసే పోటీ పెట్టారు. అప్పుడు తనకి తల్లి గుర్తుకొచ్చింది. చిన్నప్పుడు ఇంట్లో దోసకాయల పాదు వుండేది. నెలల తరబడి దోసకాయలతో చేసిన వంటలే తల్లి వండేది. దోసకాయ పప్పు, దోసకాయ పచ్చడి, దోసకాయ పులుసు, దోసకాయ స్వీటు, దోసకాయ చారు, దోసకాయ వేపుడు... ఇలా ఆ అరడజను వంటలు ఆ పోటీలో ప్రదర్శించి ప్రథమ బహుమతితోపాటు ఆ హోటల్‌లో ఉద్యోగమూ సంపాదించాడు. చారుకాసి ఆంధ్రాసూప్ అనీ, పులిహోర చేసి ఆంధ్రా లెమన్ పలావ్ అనీ తన వంటలతో అందరినీ ఆశ్చర్య చకితుల్ని చేస్తున్నాడు. మొత్తానికి తను మళ్ళీ సెటిల్ అయ్యాడు. సాఫ్ట్‌వేర్ ఇంజనీరుకన్నా ఎక్కువ జీతం. నిట్టూర్పు విడిచాడు రాంపండు.

''సార్ మీ డాబా తోటకు చేరుకున్నాం..'' అన్న టాక్సీ వాలా మాటలతో ఇహంలోకి వచ్చి, తన అక్క వాళ్ళుంటున్న అపార్ట్‌మెంటు దగ్గర టాక్సీ ఆపించాడు. గేటు ముందు టాక్సీ దిగి లిఫ్ట్ ఎక్కబోయేంతలో, ప్రక్కనే ఆగిన అంబులెన్సు చూసి కంగారుపడ్డాడు. అక్కడ నించున్న వాచ్‌మేన్‌ని అడిగాడు ఏమయింది?! అని.

''ఇద్దరికి హార్ట్ ఎటాక్.. వచ్చింది...'' అన్నాడు వాచ్‌మేన్. ''ఒకసారే..ఇద్దరికా! ఒకే కుటుంబమా..'' అనడిగాడు రాంపండు.

''కాదండీ..ఒకావిడేమో టీవీలో సీరియల్ చూస్తూ సస్పెన్సు తట్టుకోలేక కుప్పకూలిపోయింది. ఇంకో అపార్టుమెంటులో ఆయనేమో మనవాళ్ళు క్రికెట్లు నెగ్గుతారా, నెగ్గరా అనుకుంటూ గుండెలమీదకు తెచ్చుకున్నాడు'' అన్నాడు.

''హతవిధీ..ఏమిటీ వైపరీత్యం'' అనుకుంటూ సామానుతో లిఫ్ట్‌లోకి చేరుకున్నాడు రాంపండు. ఒక వ్యక్తి తనలాగే టై కట్టుకొని ఏవో పోకెట్లతో కనిపించాడు. 'ఓహో సేల్స్ ఎగ్జిక్యూటివ్ కాబోలు' అనుకున్నాడు.

తన అక్క వాళ్ళుంటున్న ఫ్లోర్‌లో దిగి ఇంటి ముందు ఆగి బెల్ మోగించాడు. అతని కనుకొలకుల్లో నీళ్ళు. రెండేళ్ళ తరువాత అక్కను చూడబోతున్నాడు. తిరిగి అమెరికా వెళ్ళే ముందు సెంటిమెంట్ అయిపోతాడు. అక్కని పట్టుకోవడం ఎవరి తరమూ కాదు. అలా ఆలోచిస్తూనే

రెండోసారి బెల్ మోగించా... తలుపు తెరుచుకో లేదు. 'అందరూ ఏ ద్రవో...న్నారా..! కొంపదీసి' అనుకున్నాడు. మళ్ళీ మూ...డోసారి బెల్ కొట్టేసరికి తలుపు తెరుచుకుంది. ...తలుపుతీసిన వ్యక్తి బావ గారు కాదు. ఎవరో కొత్త వ్యక్తి.. ''బాబూ, నువ్ అమ్మే పోకెట్లు చూసే ఓపి... మాకు లేదు. చెయ్యి ఖాళీ లేదు. వెళ్ళు'' అంట... తలుపు మూసాడు.


రాంపండుకు తలకొట్టే...నట్టయింది.

గారు.

రాంపండుకు మనసులో ఏదో కంగారు, 'అక్కయ్య ఏమయినట్టు? కొంపదీసి విడాకులి చ్చేసి పిల్లలతో వేరే కాపురం పెట్టిందా..అసలు విడాకులు ఇవ్వ వలసినంత అవసరం ఏం వచ్చింది..బావకు చుట్ట, బీడీ, సిగరెట్, సురాపానం..ఇంకా అలాంటి దురలవాట్లు లేవు. మరయితే ఏం జరిగింది?' రాంపండుకు ఆలోచనలు తెగడం లేదు.

వెంటనే బావగారి వంక చూసాడు. ఆయన ఒళ్ళంతా జిడ్డు కారుతోంది. శరీరానికి తలకు నూనె పట్టించినట్టున్నాడు. నూనె డబ్బా నెత్తిమీద గుమ్మరించుకున్నట్టుగా కనిపించాడు. 'ఔను ఈయన కు న...

లేదు. ఈమధ్య మా అపార్ట్‌మెంటులో ఆది... వచ్చేసరికే ప్రతీ కుటుంబంలోనూ తగా... మొదలయినాయి. కారణం పిల్లలంతా కార్టూ... నెట్‌వర్క్ చూద్దామని, ఆడవాళ్ళు సీరియల్... మాయో చూద్దామని, మగవాళ్ళు క్రికెట్‌మే... ఇంకోటో చూద్దామని..అయితే ఒక్కో కు...బానికి ఒకే టీవీ..అందరూ వారికి ఇష్టమైన కా...మాలు చూద్దామని పోటీపడేసరికే ప్రతీ ఇల్లు ఒ... రణరంగంలా అపార్ట్‌మెంట్ మొత్తం కార్గిల్... మారింది, ఈ నేపథ్యంలో రెండు జంటలు వి...కుల వరకూ వెళ్ళేరు. ఒక దూర్వాసమహా... లాంటి మా అపార్ట్‌మెంట్ మనిషి ఉద్రేకంతో ... బద్దలు కొట్టేసాడు. ఒక పన్నెం...



'స్వాగత సత్కారాలు ...పోగా ఛీత్కా రమా? అసలు అక్క, ...వ ఏమయి పోయారు, తనను ఎవరో సేల్స్ ...ఎగ్జిక్యూటివ్ అనుకుంటున్నారా బైటకట్ట...కున్నానని'- ఆలో చిస్తూ మళ్ళీ బెల్ మోగి...చాడు. ''ఏయ్ నీకు బుద్ధి లేదా..ఎన్నిసార్లు ...చెప్పాలి. ఏయ్ వాచ్ మెన్..అసలు ఈ సేల్స్ వ...మనుషుల్ని మన అపార్టు మెంటులోకి ఎందుకు రా...నిస్తున్నారు..'' అంటూ మళ్ళీ తలుపు మూసేంతల... లోపలున్న బావగారు బైటకొచ్చి ''సారీ..రాంపం...డూ..నిన్ను గమనించ లేదు, బావున్నారా'' అంట... బైటకొచ్చి సామాను తీసుకున్నాడు.

'బ్రతుకు జీవుడా' ...అనుకుంటూ లోపలికి అడుగు పెట్టాడు రాంపండు.

లోపలకు అడుగుపెట్టే...సరికి ఒక పదిమంది అప రిచితులు సోఫామీద, ...కుర్చీల్లోను కూర్చుని టీవీలో క్రికెట్ చూస్తున్నా...రు. రాంపండుకు ఏమీ అర్థం కాలేదు.

''బావా..అక్కయ్యా పిల్లలూ ఏరి..!'' అన్నాడు.

ఆ మాటలకు సమ...ధానం చెప్పకుండా టీవీ మీదే దృష్టి నిలిపా... రాంపండు బావ

...గురల పాటు ఇదొకటే..పాపం అక్కయ్య ఈ విషయం మీదే ఎప్పుడూ బావతో గొడవపడేది. పాపం విడాకులవరకూ వెళ్ళిపోయిందన్నమాట'.

రాంపండు మనసులో పరిపరివిధాల ఆలోచనలు.

ఆలోచిస్తున్న రాంపండుతో..''వాళ్ళు ఇంకో అరగంటకు వచ్చేస్తారు. నువ్ రిలాక్సవ్వు'' అన్నాడు రాంపండు బావగారు.

''ఏమిటీ ఎక్కడికెళ్ళారు..అసలేం జరిగింది..'' అన్నాడు రాంపండు కంగారుగా.

''అబ్బే నువ్ కంగారుపడవలసిన అవసరం

...డేళ్ళ కుర్రాడు పోర్టబుల్ టీవీ ఎత్తుకొని ఇల్లొదిలి పారిపోయాడు. ఇంతవరకూ ఆ కుర్రాడి వివరాలు తెలీలేదు. అంచేత మేం అంతా కలిసి ఒక నిర్ణయానికొచ్చేసాం...'' బావగారు చెప్పడం ... రాంపండు ముఖంలోకి చూసాడు.

రాంపండుకు నవ్వాలో ఏడవాలో తెలీలేదు. ఈ జనాలు టీవీకి ఇంత బానిసలై పోయారేంటి? వీరు బయటపడే మార్గం లేదా? అనుకున్నాడు.

బావగారు చెప్పడం కొనసాగించాడు. ''అంచేత ఏం చేస్తున్నామంటే, వారానికి ఒకసారి ... వేస్తాం, దాని ప్రకారం ఒక ఇంట్లో క్రికెట్ ...

డా.ఎమ్.సుగుణరావు

పెడితే..ఇంకో ఇంట్లో సీ యల్... పిల్లలంతా ఒక ఇంట్లో కార్టూన్ నెట్‌వర్ ., మహిళామణులంతా వేరే చోట డైలీ సీరియల్. ఇలా మా సమస్యను పరి ష్కరించుకున్నాం. ప్రస్తు ం మీ అక్కయ్య ఫ్లాట్ నెంబర్ 111లో సినిమ చూస్తోంది. నీ మేన ళ్ళుళ్ళు ఫ్లాట్ నెంబర్ 11 లో కార్టూన్ నెట్‌వర్క్ చూస్తున్నారు. ఇవాళ వ ఇంట్లో క్రికెట్ మేచ్ చూపిస్తున్నాము'' చెప్ప ం ముగించారు బావ గారు ముక్తాయింపుగా న .

''బావా, అక్కని పి ల్ని పిలుచుకొచ్చెయ్యి, వాళ్ళను చూడాలని వుం ' అన్నాడు రాంపండు.

''అమ్మో..ఈ టైమ లో వాళ్ళను రమ్మంటే హిస్టీరిక్‌గా మారి చేతికి ి దొరికితే అది పుచ్చు కుని కొడతారు. ఇంక అరగంటలో అంతా కొంపకి చేరుకుంటారు'' న్నాడు.

రాంపండుకు మతి ోయినట్టయింది. బావ గారు బాత్రూంలోకెళ్ళ నే తన ప్రయాణపు హేంగోవర్ తీర్చుకోవడ కి గదిలోకెళ్ళి నడుం వాల్చాడు రాంపండు.

★ ★ ★

ఏదో హడావుడి...

అరుపులు...

## కొత్త స్నేహం

**మొన్నమొన్నటి వరకూ రాజు సుందరం, కమల్ హాస న్‌లతో చెట్టాపట్టా లేసుకుని తిరిగిన సిమ్రన్ ఇప్పుడు కొత్త వ్యక్తిని వెదుక్కుందని సినీ జనాలు అంటున్నారు. ఈ విష యమై వాకబు చేస్తే 'షహీద్-ఏ-ఆజా ద్'లో నటిం చిన సోనుసద్ ఆమె కొత్త బాయ్ ఫ్రెండ్ అని తెలిసిం . వీరిద్దరి మధ్య ఉన్నది ఎలాంటి బంధమో అని ఆరాతీస్తున్నారం .**

ఏడుస్తున్న శబ్దం... నిపించే సరికి గబుక్కున వాడు రాంపండు. మెల్లగా డ్రా యింగ్ రూములోకి అడుగుపెట డు. గోడ గడియారం ఎ ంది చూపిస్తోంది. 'అబ్బా. తను చాలాసేపు నిద్రపోయ డు. రాత్రయిపోయిన విషయ మే తెలీలేదు' అలా అనుకుం టూ డ్రాయింగ్ రూములోకి ళ్ళేస రికి కుటుంబ సభ్యు ంతా అక్కడే వున్నారు. వాళ్ళ ముఖాలు చూసేసరికి తనను నిద్రలేపింది టీవీలోని గొడవా అనుకుని ఆశ్చర్యపోయాడు రాంపండు.

అక్కయ్య కూరగాయలు తరుగుతోంది. బావ గారు ఫైలు చూసుకుంటున్నారు. పిల్లలేమో రాసు కుంటున్నారు.

''పండూ బావున్నావా..'' అక్క పలకరించి టీవీకి కళ్ళు అతికించింది. మేనళ్ళుళ్ళు ''హాయ్ మావయ్యా'' అంటూ మళ్ళీ టీవీకేసి దృష్టి సారించేరు. రెండు నిమిషాల్లో వాళ్ళు చేస్తున్నది చూసేసరికి పిచ్చెక్కినట్టయ్యింది రాంపండుకు. రిమోట్‌తో ఏక కాలంలో మూడు సీరియళ్ళు వీక్షిస్తున్నారు. అంత లోనే రాంపండు మెద డులో బల్బ్ వెలిగింది. 'తను పనిచేసే హోటల్

''ఇండియాలో ఏవైనా విచిత్ర దృ పిస్తే వాటిని ఫొటోలు తీసి పట్టుకు రండి ఎన్లార్జ్ చేసి మన హోటల్‌లో వుంచు మన హోటల్‌కు మంచి ఎట్రాక్షన్ అన్నా విషయం గుర్తొచ్చి వెంటనే తన బేగ్‌లోంచి తీసి వాళ్ళంతా వివిధ భంగిమల్లో ఏవో చేస్తూ టీవీ చూస్తున్న దృశ్యాలు ఫొటోలు డంతోపాటు వీడియో కెమెరాతో చిత్రీకరించే సాడు.

ఫొటోలు తీస్తున్న సమయంలో రాంపం తన బాల్యమిత్రుడు పిచ్చేశ్వర్ గుర్తుకొచ్చాడు. డికి ఫొటోలంటే ఇంట్రెస్టు. అతని ఇంటికి కాళ్ళకు ఫొటో ఆల్బమ్‌లు తగులుతాయి. చదువుకునే రోజుల్నించీ తీయించుకున్న ఫొటో లక్షకు పైగా వుంటాయి. వాటినన్నిటిని ఆల్బంలో దాచి ప్రదర్శిస్తూ వుంటాడు. తను వాడికి అనే కాలో తీయించుకున్న ఫొటోలు చూపిస్తే సరి..అక్క వాళ్ళు తన ఫొటోలు చూసేందుకు పెద్దగా ఇష్టపడుతున్నట్టు కనబడడం లేదు. తనకి బోర్‌గా వుంది. ముందు ఇంట్లోంచి బైటపడా అలా అనుకుంటూ రాంపండు కెమెరాతో ఫొటో ఆల్బమ్‌తో ఇంట్లోంచి బైటపడ్డాడు.

రాంపండు మిత్రుడి ఇంటికి వెళ్ళేసరికి వా హడావుడిగా వుంది. పిచ్చేశ్వర్ ఇద్దరు పిల్లలు టేప్ రికార్డరులోని పాటకు అనుగుణం చేతులు, శరీరం ఊపుతూ గెంతులేస్తు న్నారు. వారికి ఇంకా మీసాలురాని పద హారేళ్ళ అబ్బాయి ట్రెయినింగ్ ఇస్తు న్నాడు. రాంపండు తన మిత్రు డిని ఏమిటిదంతా! అన్నాడు.

''వీళ్ళంతా కేబుల్ టీవీలో 'డేన్స్ చెయ్యవే పాపా' కార్యక్ర మంలో పాల్గొంటున్నారు. అందుకే హడావుడి' అంటూ గబగబా లో లికి వెళ్ళి పెద్ద ఆల్బమ్ తీసుకొచ్చాడు. దాన్ని చూడగానే రాంపండుకు పై ప్రాణాలు పైనేపో యాయి. తన ఆల్బం చూపించే అవకాశం ఇవ్వకుండానే ఒకో పేజీ విప్పుతూ మిత్రుడు వివరిస్తు న్నాడు. ఆ ఆల్బం నిండా ఆ ఇద్దరు పిల్లల చేసిన ఫొటోలు.



# హలో ఫ్రెండ్

**మంజునాథ్**
చదువు:బి.టి.బి, వ సు:21సం.లు,
హాబీలు:కంప్యూటర్ గేమ్స్ అడ్రస్:మంజునాథ్,
కేరాఫ్ బెంగుళూరు హె ర్ కటింగ్ సెలూన్,
మస్కి, లింగసూర్, రా చూర్-584124

**ఎస్.సాయిప్రసాద్ వ**
చదువు:గ్రాడ్యుయేష ,
వయసు:27సం.లు, హా లు:సంగీతం,
అడ్రస్:ఎస్.సాయిప్రసాద్ ర్మ, ఇం.నెం:10/21,
వంతపేట, నెల్లూరు-52 001

**మూజిబ్ అహ్మద్**
చదువు:ఇంటర్,
వయసు:17సం.లు, హా :క్రికెట్,
అడ్రస్:మూజిబ్ అహ్మద్,
ఇం.నెం:1-3, ఖుదానంద్ పూర్,
వంటిపేట, నిజామాబాద్ 503212

**మీర్ బాసిత్ అలీ**
చదువు:గ్రాడ్యుయేష ,
వయసు:20సం.లు, హా లు:సంగీతం,
అడ్రస్:మీర్ బాసిత్ అలీ, న్నాఫ్ మీర్ లాయక్
అలీ, ఇం.నెం:2-10-5/1, ాజీమొహల్లా,
భువనగిరి-508116

**ఎం.డి.షాహెద్**
చదువు:ఇంటర్, వ సు:18సం.లు,
హాబీలు:కవితలు రాయ ం,
అడ్రస్:ఎం.డి.షాహెద్, స న్నాఫ్ ఎం.డి.హుస్సేన్,
ఇం.నెం:2-2-33, ఖాజీ ుహల్లా,
భువనగిరి-508116

**బి.మహబూబ్ బాషా**
చదువు:ఏడవతరగతి, వయసు:20సం.లు,
హాబీలు:పుస్తక పఠనం, అడ్రస్:బి.మహబూబ్
బాషా, తేజ క్లినిక్, గాంధీ మునిసిపల్ కాంప్లెక్స్,
అనంతపురం-515411

**ఎ.మనోజ్‌కుమార్**
చదువు:ఇంటర్, వయసు:18సం.లు,
హాబీలు:మ్యూజిక్, అడ్రస్:ఎ.మనోజ్‌కుమార్,
సన్నాఫ్ ఎ.శ్రీనువాసులు, ఇం.నెం:2/113/3,
కడపరోడ్, యర్రగుంట్ల-516309

**కె.రవికుమార్**
చదువు:గ్రాడ్యుయేషన్,
వయసు:26సం.లు, హాబీలు:కవితలు
రాయడం, అడ్రస్:కె.రవికుమార్, కేరాఫ్
బాలాజీ సూపర్‌బజార్, పలమనేరు-517408

**ఎన్.కిరణ్‌కుమార్**
చదువు:బి.కాం, వయసు:20సం.లు,
హాబీలు:కలం స్నేహం, అడ్రస్:ఎన్.కిరణ్‌కు
మార్, సన్నాఫ్ సత్యనారాయణ, మెయిన్‌రోడ్,
ముమ్మిడివరం-533216

**ఎం.డి.ఎం.సోభ్రాత్**
చదువు:జర్నలిజం, వయసు:22సం.లు,
హాబీలు:పాటలు పాడడం,
అడ్రస్:ఎం.డి.ఎం.సోభ్రాత్, ఇం.నెం:2-10-38,
ఖాజామొహల్లా, భువనగిరి

**సయ్యద్ హుస్సేన్**
చదువు:ఇంటర్, వయసు:18సం.లు,
హాబీలు:సంగీతం, అడ్రస్:సయ్యద్ హుస్సేన్,
సన్నాఫ్ ఇబ్రహీం, ఇం.నెం:3-10-113, సాముల
వాడ, భువనగిరి-508116

**కె.రాంభరద్వాజ్**
చదువు:బి.యస్సీ, వయసు:21సం.లు,
హాబీలు:పుస్తక పఠనం, అడ్రస్:కె.రాంభరద్వాజ్,
ఇం.నెం:13-7-907,
కొర్లగుంటరోడ్, తిరుపతి-517501

**ఎస్.కె.ఫయాజ్**
చదువు:ఇంటర్,
వయసు:18సం.లు,
హాబీలు:పాటలు వినడం,
అడ్రస్:ఎస్.కె.ఫయాజ్, సన్నాఫ్ ఫకీర్ అహ్మద్,
డాక్ బంగ్లా వెనుక, భువనగిరి-508116

**రేకపల్లి భాస్కర్**
చదువు:ఇంటర్, వయసు:18సం.లు,
హాబీలు:చదరంగం, అడ్రస్:రేకపల్లి భాస్కర్,
కరవాక, మామిడికుదురు-533248

**ఆర్.టి.రాజు**
చదువు:ఇంటర్, వయసు:18సం.లు,
హాబీలు:కలం స్నేహం, అడ్రస్:ఆర్.టి.రాజు,
సన్నాఫ్ సూర్యప్రకాశరావు, కరవాక, మామిడి
కుదురు-533248

*

ఇంతలో డేన్సు చేస్తు పిల్లలు మంత్రము గ్ధుల్లా ఆగిపోయారు. ఫొ ఆల్బమ్ చూపిస్తున్న రాంపండు మిత్రుడు గబ ా టీవీకేసి నడిచాడు. ఏదో ప్రమాదంలో ఇరుక్కుపోతున్నట్టుగా రాంపండుకు అర్థమయిం . వెంటనే చూస్తున్న ఆల్బమ్ వదిలేసి, గబగ ా బైటకు నడవబో యాడు. అప్పటికే సమ యం మించిపోయింది, టీవీలో పెద్దశబ్దంతో పా ట... సినిమా తారల నాట్యం..దానితో పాటూ పిచ్చేశ్వర్..అతడి ఇద్దరి పిల్లలు, ఆ కుర్రడేన్స్ వే స్తురు..అంతా పిచ్చెక్కి నట్టు గెంతులు వెయ్యడం ప్రారంభించేరు.

రాంపండు గుండె రా యి చేసుకుని తన కెమె రాతో, వీడియోతో వారి మూకుమ్మడి గెంతుల దృశ్యాన్ని చిత్రీకరించి ( )ప్రపాటు కాలంలో ఆ రూము నుంచి నిష్క్రమిం చాడు.

★ ★

వారం రోజుల తర్వాత రాంపండు తిరిగి అమెరికా వెళ్ళేరోజు. మధ్యాహ్నం ఫ్లైటులో హై దరాబాదు వెళ్ళి అక్కడ మళ్ళీ మారాలి.

గబగబా తయారయి భోజనం అయిందనిపిం చాడు. అక్క తను వెళుతుంటే ఏడుస్తుందని భయపడుతున్నాడు రాంపండు. అక్క ఏడిస్తే తను అమెరికా వెళ్ళినా అదే విషయం గుర్తొచ్చి తనకు నాస్టాల్జియా ఎక్కువవుతుంది.

నిమిషాలు భారంగా దొర్లుతున్నాయి. 'అక్కా! మరి నేను బయలుదేరతాను'' మెల్లగా న్నాడు.

ఆమె ముఖంలో రంగులు మారాయి. ఆమె ళ్ళు వర్షించడానికి సిద్ధంగా వున్నాయి. అప్పుడు క్షలా వెలిగింది రాంపండు బుర్రలో ఆలోచన. గబగబా టీవీ రూములోకెళ్ళి టీవీ ఆన్ చేసాడు. అక్క దుఃఖపడుతూ అన్యమనస్కంగా వచ్చి టీవీ ముందు కూర్చుంది. రోజు అందరూ చూసే డైలీ సీరియల్ కనిపించింది టీవీలో- రాంపండు అక్కయ్య ముఖంకేసి దృష్టి నిలిపాడు. ఆమె ముఖం ప్రసన్నంగా మారింది. ఏడుస్తున్న ఛాయ టీవీ లేకపోవడంతో 'బ్రతికానురా బాబూ' అనుకు న్నాడు. 'మానవ సంబంధాల్ని సైతం మరిపిస్తున్న టీవీ మహాతల్లీ జిందాబాద్!' అని టీవీ పెట్టెకేసి నమస్కరించి, ''వెళ్ళొస్తానక్కా!'' అంటూ సామానుతో ఇంట్లోంచి బైటపడ్డాడు. అక్క మాట్లాడలేదు. ఆమె ఈ లోకంలో లేదు. గబగబా నడిచి లిఫ్ట్ ఎక్కాడు. బావగారు, పిల్లలు అతడిని అనుసరించారు. అక్కయ్య వారివెంట రాలేదు. అతడికి కావాల్సింది అదే! లిఫ్ట్ ఎక్కి క్రిందకు దిగారు. బావగారు ఏర్పాటుచేసిన టాక్సీ బైట అతడికోసం సిద్ధంగా వుంది.

''మావయ్యా మేం టీవీ చూస్తున్నప్పుడు పిచ్చేశ్వర్ అంకుల్ ఇంట్లో వాళ్ళు డేన్సు చేస్తున్నప్పుడు తీసిన ఫొటోలు మాకు పంపిస్తావా'' పిల్లలు అడిగారు.

''లేదమ్మా వాటిని ఎన్లార్జ్ చేసి మా హాల్లో వుంచుతాం'' అన్నాడు రాంపండు.

''వాటి మీద మేడిన్ ఇండియా అని రాస్తావా?'' అన్నారు రాంపండు బావగారు నవ్వుతూ.

''కాదు Mad ఇన్ ఇండియా అని రాస్తాను'' అంటూ గబగబా టాక్సీ ఎక్కిన రాంపండు హాయిగా ఊపిరి పీల్చుకున్నాడు. *